మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
గురువారం , సెప్టెంబర్, 03, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు మంత్రి పదవికి
# రాజీనామా చేయాలని ఆదేశం!

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది. గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి, అధిష్ఠానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు సాయంత్రంలోగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరిణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారు స్పందించేలోపే అధిష్ఠానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ



అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. మొత్తానికి, కొండా సురేఖ రాజీనామా చేస్తారా లేక బర్తరఫ్‌కు గురవుతారా అనే దానిపై సాయంత్రానికి స్పష్టత రానుంది.

## హాలధారి.. అయోమయం రైతు బీమా
# ఉన్నట్లా! లేనట్లా.?




**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో దిగులు పడుతున్నారు. ఆగస్టు 13వ తేదీతో ప్రీమియం చెల్లింపు ముగియడంతో రైతుబీమా ఉన్నట్లా, లేనట్లా అని కర్షకులు అయోమయానికి గురవు తున్నారు. రైతులకు అండగా ఉన్న ఈ పథకం ప్రశ్నార్థకంగా మారింది. బీమా గడువు గడిచి 17 రోజులు అయిపోయినప్పటికి రాష ట్రప్ర భుత్వం ప్రీమియం బకాయిలు ఎల్ఐసీకి చెల్లించకపోవడంతో సమయం ముగిసిపోయిం ది. ఈ పథకంపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఇది కొనసాగుతుందా! లేదా? అనేది రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రైతుల కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశం తో 2018లో గత నాటీ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబీమా అమల్లోకి తెచ్చింది. రైతులు సహజమరణం పొందినా.. ప్రమాదవశాత్తు మరణించినా వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు. 18–59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులకు బీమా వర్తించే విధంగా ఎల్ఐసీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని రైతు బీమా పథకాన్ని ప్రారంభించారు. రైతులు మరణించిన సమయంలో అన్ని సర్టిఫికెట్లు సక్రమంగా ఉంటే కేవ లం పది రోజుల్లో రైతుబీమా నగదు రై తు కుటుంబంలోని నామినీ ఖాతాల్లో జమ అయ్యేవి. రైతు మరణించిన తర్వాత ఆపత్కాలంలో వారి కుటుంబానికి ఈ పరిహారం ఆదుకునేది. అలాం టి ఈ పథకం ఆగస్టు 13 అర్ధరాత్రితో ముగిసింది. ఆగస్టు 13 తేదీలోపే ప్రభుత్వం ఈ బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంది. అయితే ప్రభుత్వం చెల్లించకపోవడంతో 14వ తేదీ ఉదయం నుంచే ఈ పథకం గడువు ముగిసిపోయింది.

## 'ఇది కోట్లాది మంది మనోభావాలతో
# ముడిపడింది

**న్యూఢిల్లీ :** రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో జరిగిన 'శుద్ధీకరణ' ఘటనలో పాల్గొన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని ఆదేశించాలని నడ్డాను కోరారు. రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, విచారణ అనంతరం దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నడ్డా ఇచ్చిన హామీని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. శుద్ధీకరణ అంశం కేవలం తన వ్యక్తిగతమో, కాంగ్రెస్‌కు సంబంధిం చనదో కాదన్నారు. ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణించారు. ఈ ఘటన జరిగి 24 రోజులు గడిచినప్పటికీ, ఇందులో పాల్గొన్న సంస్థలు, వ్యక్తులపై కనీసం ఖీ×= కూడా నమోదు చేయకపోవడం పట్ల ఖర్గే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో అత్యంత అభ్యంతరకరమైన విషయం ఏంటంటే, నేను ప్రసంగించిన రామ్‌లీలా మైదాన్ వేదిక వద్ద భారత రాజ్యాంగ స్ఫూర్తికి, మానవ విలువలకు విరుద్ధంగా 'శుద్ధీకరణ' చేశారు. ఈ ప్రక్రియను అంటరానితనంతో ముడిపడి ఉందని సాధారణంగా భావిస్తారు." అని సెప్టెంబర్ 2న నడ్డాకు రాసిన లేఖలో ఖర్గే పేర్కొన్నారు"ఈ సమస్య నా



వ్యక్తిగత విషయానికో లేదా కాంగ్రెస్? అధ్యక్ష పదవికో పరిమితమైనది కాదని నేను స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది రోజూ ఇలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్న కోట్ల మంది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంది. అలాంటి తప్పులు చేసేవారికి తగిన గుణపాఠం చెప్పడం చాలా అవసరం. ఈ ఆగ్రహం కేవలం నాది మాత్రమే కాదు. ఆ కోట్లాది మంది ప్రజల ఆవేదన. ఇది సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గాన్ని నేరుగా ప్రభావితం చేసే విషయం. అందుకే, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి నేను ఈ విషయాన్ని సభలో కూడా లేవనెత్తాను.

## 20కి పైగా అజెండా అంశాలు
# కొనసాగుతున్న మంత్రివర్గ సమావేశం

**అమరావతి:** 20కి పైగా అజెండా అంశాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాయంలో మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధిం చిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించనున్నట్లు తెలు స్తోంది. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు ఐదీ ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు రానున్నాయి. మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ–2026 ముసాయిదాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరగనుంది. అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై



కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో 'అమరావతి సంగమం' నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులపై చర్చ : వెలిగొండ టన్నెల్–2లో ఎదీవీ తొలగింపు పనులకు రూ.11కోట్ల 63 లక్షల మంజూరుపైనా ఆమోదం తెలపనుంది. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కులకు సంబంధించిన అంశాలపైనా చర్చ జరగనుంది. విద్యుత్ రంగంలో ఏపీ ట్రాన్స్‌కో మధ్యకాలిక రుణానికి రూ.950 కోట్ల ప్రభుత్వ గ్యారంటీ, సీలేరు కాంప్లెక్స్‌లో ఏపీ జెన్‌కోకు ఫైర్ ప్రికాషనరీ ఫీజు మినహాయింపు ప్రతిపాదనలు కేబినెట్ పరిశీలనకు రానున్నాయి. కడప జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు : ఓక్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో 800 మెగావాట్ల కేటాయింపు రద్దు, విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులో సామర్థ్యాల మార్పిడిపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ్వూణజూ రుణాలకు సంబంధించి జెన్‌కోకు కార్పొరేట్ గ్యారంటీలు ఇచ్చేందుకు అనుమతిపైనా చర్చించనుంది.

## చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరి
# స్పష్టం చేసిన హైకోర్టు

**హైదరాబాద్:** రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సం క్షేమం, పునరావాసానికి సం బంధించిన వ్య వస్థల పనితీరుకు సం బంధించిన వివరాలపై హైకోర్టు ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది. ఇదీ కేసు నేపథ్యం : 2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న




దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్‌కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు. ఈనెల 29కి విచారణ వాయిదా : ఈ పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది.

## డ్రగ్స్ వినియోగదారులపై
# పోలీసుల ఉక్కుపాదం




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల ప్రభావంతో అసాధారణంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. గతంలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు లేదా దాడుల సమయంలో అనుమానితులు లేదా అసాధారణ ప్రవర్తన కలిగిన వ్యక్తులకు మాత్రమే సాధారణంగా డ్రగ్ పరీక్షలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు నేరం స్వభావంతో సంబంధం లేకుండా డ్రగ్ పరీక్షను తప్పనిసరి చేస్తున్నారు. పరీక్షలో పాజిటివ్ అని తేలితే నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద అదనపు కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తారు. మాదాపూర్‌లోని ఇన్‌ఆర్బిట్ మాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొనడంతో ఒక యువతి మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, మొదట బ్రీత్‌లైజర్ పరీక్ష నిర్వహించారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాపై
# సీఎం రేవంత్ పగబట్టారు

**మెదక్, సెప్టెంబర్ 3:** జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు.



కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు.

# రేబర్తిలో "అందే శ్రీ" విగ్రహ గద్దె నిర్మాణంలో వివాదం

**- మద్దూరు పోలీసులు రంగ ప్రవేశం**
**- ఇరువర్గాలకు నచ్చజెప్పినా పోలీసులు**





**మద్దూరు సెప్టెంబర్3, ప్రజా వాణి,**
దివంగత పద్మశ్రీ అవార్డు గ్రహీత అందే శ్రీ విగ్రహ గద్దె నిర్మాణంలో వివాదం తలెత్తింది. మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే శ్రీ కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామానికి చెందిన కొందరు నాయకులు అందే శ్రీ చిరకాల జ్ఞాపకార్థం కోసం రేబర్తి గ్రామ బస్ స్టాండ్ ముందు గద్దె నిర్మాణం చేపట్టడంతో ఓ వర్గానికి చెందిన కొంత మంది అనుమతి లేకుండా ఇక్కడ గద్దె నిర్మాణం చేపట్టవద్దని అడ్డుకోవడంతో ఇరువ ర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో సమాచారం తెలు సుకున్న మద్దూరు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలకు నచ్చజెప్పి అధికారుల అనుమతి తీసుకున్న తర్వాతనే ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతి యుతంగా గద్దె నిర్మాణం చేపట్టాలని ఇరువర్గాలకు సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ ద్వార అనుమతి తీసుకొని గద్దె నిర్మాణం చేపడతామనడంతో వివాదం సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరాటి శ్రీనివా స్,ఉప సర్పంచ్ రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లూరి రాజు,ఎస్సై మహ మ్మద్ ఆసిఫ్, ఏ ఎస్సైలు కనకయ్య, తిరుమల బాబు, గ్రామ పెద్ద లు, యూత్ నాయకులు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొండా సురేఖ ఎపిసోడ్.. నేటి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో: రాజాసింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న రాజకీయ వివాదం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిందన్నారు. ఈ వ్యవహారం ఢిల్లీకి చేరినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొందని తెలిపారు. ఈరోజు(గురువారం) జరగనున్న ప్రెస్‌మీట్‌పై అందరి దృష్టి నెలకొందన్నారు. మంత్రి కొండా సురేఖ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా చర్య తీసుకుంటుందా? లేక ఈ వివాదాన్ని అంతర్గతంగా పరిష్కరించుకుంటారా? అనే ప్రశ్నలు జోరుగా వినిపిస్తున్నాయని తెలిపారు. ఇవాల్టి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో చూడాలి అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.కాగా.. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యలు, దీనిపై మంత్రి సమాధానం తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మంత్రి అంశం ప్రస్తుతం కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి చేరింది. ఈరోజు సురేఖ వ్యవహారంపై అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సర్వాత్రా ఉత్కంఠ నెలకొంది.

# కూకట్‌పల్లి (బాలాజీ నగర్ / వివేక్ నగర్ సమీపంలో) వెలసిన శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రం.









**కూకట్పల్లి :(ప్రజావాణి) సెప్టెంబర్ 3 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**
ఈ ఆలయంలో మహాశివరాత్రి, కార్తీక మాసం మరియు శని త్రయోదశి వంటి పర్వదినాల్లో విశేష పూజలతో పాటు క్షేత్ర పాలకుడైన శ్రీ కాల భైరవ స్వామి హోమం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.హోమం యొక్క ప్రాముఖ్యతగ్రహ దోష నివారణ: కాల భైరవ హోమం జరిపించడం వల్ల ముఖ్యంగా శని దోషాలు, రాహు-కేతు దోషాల తీవ్రత తగ్గుతుందని భక్తుల నమ్మకం.కష్టాల తొలగింపు: జీవితంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులు, శత్రు బాధలు, మరియు వ్యాపారంలో అడ్డంకులు తొలగిపోతాయి.సమయ పాలన: కాలానికి అధిపతి అయిన భైరవ స్వామిని పూజించడం వల్ల నష్టపోయిన కాలాన్ని, వైభవాన్ని తిరిగి పొందవచ్చు.ఆలయ విశేషాలు (శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం)ఏకైక వేదికపై ద్వాదశ లింగాలు: భారతదేశంలోని ప్రముఖ 12 జ్యోతిర్లింగాల రూపాలను భక్తులు ఒకే చోట దర్శించుకునేలా ఈ ఆలయాన్ని సుమారు 43 సంవత్సరాల క్రితం నిర్మించారు.ప్రధాన దేవతలు: ఇక్కడ ద్వాదశ జ్యోతిర్లింగాలతో పాటు అమ్మవారు శ్రీ భువనేశ్వరి దేవి మరియు ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన శ్రీ కాలభైరవ స్వామి విగ్రహాలు కొలువై ఉన్నాయి.సువిశాలమైన ఎకరం స్థలంలో 43 ఏళ్ల క్రితం వెలిసించే ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి. ఆలయం. అయితే ఈ ఆలయానికి ముందే అంటే గ్రామం ఏర్పాటైన 400 ఏళ్ల నాడే ఇక్కడ పంచముఖ పశుపతినాథ స్వామి మందిరం ఉంది.ఆలయ చిరునామా ఌ రవాణా సౌకర్యాలుచిరునామా: బాలాజీ నగర్, జాతీయ రహదారి పక్కన (వివేక్ నగర్/ శివాలయం రోడ్ సమీపంలో), కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.సమీప మెట్రో స్టేషన్: కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ (సుమారు 500 మీటర్ల దూరం) లేదా భరత్ నగర్ మెట్రో స్టేషన్ ద్వారా సులభంగా చేరుకోవచ్చు.సమయాలు: సాధారణ రోజుల్లో ఉదయం 6:00 నుండి 11:30 వరకు, తిరిగి సాయంత్రం 5:00 నుండి రాత్రి 8:30 లేదా 9:00 గంటల వరకు ఆలయం తెరిచి ఉంటుంది.

# కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# హుజూర్‌నగర్ లో 170 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.






**హుజూర్నగర్ సెప్టెంబర్ 3 (ప్రజావాణి)**
అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని హుజూర్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పరిధిలోని మాధవరాయనిగూడెం, కరక్కాయలగూడెం, బూరుగడ్డ గ్రామాలకు చెందిన రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం బట్టబయలు అయింది. హుజూర్నగర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మాధవరాయినిగూడెం రేషన్ షాప్ నెంబర్ 19 చెందిన డీలర్ పాషా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. కరక్కాయల గూడెం, మాధవరాయనిగూ డెం, బూరుగడ్డ రేషన్ షాపులకు చెందిన రేషన్ బియ్యం ఆయా గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు లారిలో ఆయా గ్రామాల నుండి మాధవరాయినిగూడెం తరలించి అక్కడి నుండి అన్ని కలిపి 300 బస్తాలు,170 క్వింటాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా లారీలో తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం మఠంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఆంగోతు బాబు తండ్రి గోపా అనే వ్యక్తి కొనుగోలు చేసి ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నట్లు గుర్తించారు. లారీని సీజ్ చేసి, ఆర్ ఐ గిరి ప్రసాద్ పంచనామా ఫిర్యాదు మేరకు డీలర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెద్దపల్లిలో సింగరేణి ప్రాజెక్టులో ప్రమాదం.. ఐదుగురికి గాయాలు




**పెద్దపల్లి, సెప్టెంబర్ 3:** జిల్లాలోని రామగిరి సింగరేణి సంస్థ ఆర్‌జీ-3 ఏరియాలో ఉన్న అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ప్రమాదం చోటుచేసుకుంది. నైట్ షిఫ్ట్ ముగింపు సమయంలో ఎయిర్ ట్యాంకర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు భయాందోళనకు గురయ్యారు. ఈ పేలుడు ధాటికి మొత్తం ఐదుగురు కార్మికులు గాయపడినట్లు సమాచారం. వారిలో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురికాగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు అప్రమత్తమై గాయపడిన వారిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఐదుగురు కార్మికులను చికిత్స నిమిత్తం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాధిత కార్మికులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రాజెక్టులో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్ ట్యాంకర్ ఎలా పేలింది? ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? ట్యాంకర్‌లో సాంకేతిక లోపం ఏమైనా ఉందా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టనున్నారు. ప్రవ సేకరించడంతో పాటు భద్రతా ప్రమాణాల అమలుపై కూడా పరిశీలన చేసే అవకాశం ఉంది. మరోవైపు గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. సింగరేణి ప్రాజెక్టుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది

# కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు.. మంత్రులతో లోకేశ్ కీలక చర్చ



**అమరావతి, సెప్టెంబర్ 3:**
తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రులకు తెలిపారు. అలాగే, స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని..ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ కుయుక్తులు పని చేయవని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగి రాష్ట్రానికి నష్టం జరగాలనే కుట్రతో గొడ్డలి పార్టీ ఉందని మండిపడ్డారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు.విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని మంత్రి అన్నారు. మాట వినని అధికారుల్ని ఉపేక్షించేది లేదన్నారు. కొందరు అధికారుల పనితీరు శాఖకు, మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిద్దరు అధికారుల తీరు వల్లే ఇటీవల ్లె ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అందరికీ గుర్తు చేసేలా సెప్టెంబర్ 9న ఓ కార్యక్రమానికి రూపకల్పన చేద్దామన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని మంత్రులతో లోకేశ్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com